మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 124 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad




# చేనేతకు అండగా ఉంటాం

## నేతన్నలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. నాటి స్వాతంత్య్ర సంగ్రామంలో ఒక సాధనమైన చేనేత.. నేటి తెలంగాణ పునర్నిర్మాణంలోనూ ప్రధానంగా నిలిచింది, చేనేతకు పునరుజ్జీవం కల్పించడాన్ని ప్రజా ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోంది. మహిళా శక్తి గ్రూపులు, ప్రభుత్వ శాఖల ద్వారా చేనేతను ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సీఎం ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.



# తెలంగాణకు భారీ పెట్టుబడులు

- రూ. 400 కోట్లతో వివింట్ ఫార్మా విస్తరణ
- జీనోమ్ వ్యాలీలో కొత్తగా ఇంజెక్టబుల్స్ తయారీ యూనిట్
- వెయ్యి మందికి ఉద్యోగాలు
- కార్నింగ్ కంపెనీతో ఒప్పందం చేసుకున్న సీఎం రేవంత్ బృందం
- రాష్ట్రంలో ఫార్మాగ్లాస్ ట్యూబ్‌ల తయారీ కేంద్రం
- వచ్చే ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం
- కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం ఒప్పందం

న్యూయార్ (ప్రజా మంటలు): తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రపంచంలో పేరొందిన పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచంలో పేరొందిన వివింట్ ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఈ కంపెనీ ముందుకు వచ్చింది. దీంతో దాదాపు 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే లైఫ్ సైన్సెస్‌కు గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్న తెలంగాణలో ఈ కంపెనీ పెట్టుబడులకు సిద్ధపడటం అందరినీ ఆకర్షిస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ రీసేర్చ్ అండ్ డెవెలప్మెంట్ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా వివింట్ కంపెనీ హైదరాబాద్లోనే తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. పరిశోధన, ఆవిష్కరణ కేంద్రంతో పాటు తయారీ యూనిట్, మౌలిక సదుపాయాల కల్పనకు జీనోమ్ వ్యాలీలో 5.5 ఎకరాలను కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “ జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా కంపెనీ ముందుకు రావటంపై సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. అవసరమైన రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషద కంపెనీలను తప్పకుండా

మిగతా 2లో..

## బంగ్లాలో ఆరని

# ఆగ్రహజ్వాలలు

- హసీనాను బంగ్లాకు అప్పగించండి
- భారత్‌ను కోరిన బంగ్లా సుప్రీం బార్ అధ్యక్షుడు



ఢాకా (ప్రజా మంటలు): బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేల్ల జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృత దేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు.

మిగతా 2లో..

## పొలిట్రిక్స్

నమోజీ బడ్జెట్లో రాష్ట్రాల
అస్తిత్వమే ‘అదృశ్యం’,
దోస్తులకే ప్రాధాన్యత
దేవదూతకది ‘ఆవశ్యం’ !

పక్షపాత ‘వైఖరి’కి దక్కునా
ప్రజల చెంత పరపతి ,
‘పాలకుల’కు తెలియునిదా
పరిపాలన రాజనీతి ? !

- న్యాలకంటి నారాయణ
9346200066

# వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి – రాహుల్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): కేరళలోని వయనాడ్ జిల్లాలో వరదల కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో వందలాది మంది మృతి చెందారు. మరి కొంతమంది ఆచూకీ తెలియాల్సి ఉంది.అయితే ఈ విపత్తుని జాతీయ విపత్తుగా ప్రకటించాలని లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు.రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో మాట్లాడుతూ.. ‘కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను సందర్శించాను. ఈ ఉత్పాతం జరిగిన ప్రదేశంలో కీలకమైన రహదారులు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో 200 మందికి పైగా మృతి చెందగా చాలా మంది ఆచూకి తెలియలేదు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. బాధితుల్లో కుటుంబంలోని సభ్యులందరినీ కోల్పోయి ఒంటరిగా మిగిలినవారు సైతం ఉన్నారు. ఇటువంటి సందర్భాల్లో కేంద్రం బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలి. వారికి ఇచ్చే పరిహారాన్ని పెంచి, సమగ్ర పునరావాసాన్ని కల్పించాలి’ అని కోరారు. సంక్షోభ సమయంలో బాధితులకు సహాయం చేసిన వారికి రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. సహాయక చర్యల్లో సహకరించిన కేంద్ర బలగాలు, సైనికులతో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశంసించారు.




2లో..

# ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం

- ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నాం - మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
- పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం- పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## ప్రజా నాడి




# పంద్రాగస్టున సీతారామ ప్రాజెక్టు ప్రారంభం

- సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం - వైరాలో లక్షమంది రైతులతో భారీ బహిరంగ సభ - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు): ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని జలసౌధలో అధికారులతో కలిసి ఆయన నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ను ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ,సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు ముఖ్యమంత్రి చేరుకుంటారని ఉత్తమ్ తెలిపారు. అక్కడే భోజనాలు చేసి వైరాలో జరగనున్న భారీ

మిగతా 2లో..

## నోబుల్ గ్రహిత యూనస్ నేతృత్వంలో

# బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం

- నేడు ప్రమాణం



ఢాకా (ప్రజా మంటలు): తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరనున్నట్లు ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ వెల్లడించారు.గురువారం సాయంత్రం 8 గంటలకు యూనస్ ప్రమాణస్వీకారం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి విలేకరులతో మాట్లాడిన ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్.. 15 మందితో ప్రభుత్వ సలహా మండలి ఏర్పాటు కానుందని చెప్పారు. పార్లమెంటును రద్దు చేసి, యూనస్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఉద్యమకారులు చేసిన డిమాండ్ నేపథ్యంలోనే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణకు భారీ పెట్టుబడులు

ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో కొత్త కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, వివింట్ ఫార్మా కొత్త తయారీ కేంద్రం ఏర్పాట్లు తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగం వృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రధానంగా అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యంత నాణ్యమైన ఇంజెక్టబుల్స్, ఔషధాలను ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల తయారీకి అధునాతన తయారీ సామర్థ్యాలతో పాటు దేశంలోని నిపుణులకు ఉపాధినిచ్చేలా ఈ కంపెనీ ప్రయత్నిస్తోంది.

ఫార్మాగ్లాస్ ట్యూబ్ ల తయారీ కేంద్రం

ప్రపంచంలో పేరొందిన కార్నింగ్ ఇన్ కార్పొరేటేడ్ కంపెనీ తెలంగాణలో కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి ముందుకు వచ్చింది. నైపుణ్యాలతో పాటు పరిశ్రమల్లో సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఎమర్జింగ్ ఇన్నోవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాడ్ వెర్క్లిరన్ అధ్వర్యంలోని కార్నింగ్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారికంగా అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో కార్నింగ్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వానికి పరస్పర సహకారం అందిస్తుంది. ఫార్మాస్యూటికల్, కెమికల్ రంగాలలో అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంతో భాగస్వామ్యం పంచుకుంటుంది. తెలంగాణలో ఫార్మాస్యూటికల్ గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం నెలకొల్పటంపై కార్నింగ్ కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. 2025 నుంచి ఇందులో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమిస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ యూనివర్సిటీ సహకారంతో డాక్టర్ రెడ్డీస్ లిమిటెడ్, లారస్ ఫార్మా లిమిటెడ్ నిర్వహిస్తున్న ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీ (ఎఫ్‌సిటి) హబ్‌లోనూ కార్నింగ్ కంపెనీ భాగస్వామ్యం పంచుకుంటుంది. ఫార్మాస్యూటికల్ మరియు కెమికల్ పరిశ్రమలలో ఆవిష్కరణలతో పాటు ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీలో ఈ కంపెనీ తగిన సహకారం అందిస్తుంది. కొత్తగా అందుబాటులోకి తెస్తున్న అడ్వాన్స్ ఫ్లో రియాక్టర్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ అత్యాధునిక గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం ఫార్మా రంగం అభివృద్ధికి దోహదపడుతుంది. ఔషధాల ప్యాకేజింగ్ పరిశ్రమలో ఈ గ్లాస్ ట్యూబ్ లను ఉపయోగిస్తారు. వీటి తయారీకి వినూత్నమైన వెలాసిటీ గ్లాస్-కోటింగ్ టెక్నాలజీని ఈ కంపెనీ వినియోగిస్తోంది. ఈ కొత్త సదుపాయంతో తెలంగాణలో ఇప్పటికే వేగంగా విస్తరిస్తున్న ఫార్మాస్యూటికల్ రంగంలో ఉత్పాదకత సామర్థ్యం మరింత మెరుగుపడుతుందనే అంచనాలున్నాయి.

## పంద్రాగస్టున సీతారామ ప్రాజెక్టు ప్రారంభం

బహిరంగ సభలో ఆయన పాల్గొంటారని అన్నారు. అంతకుముందే సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను రేవంత్ ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం రైతుల కల త్వరలో నెరవేరబోతోందని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్టు 15న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను జాతికి అంకితం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వైరాలో లక్ష మంది రైతులతో బహిరంగ నిర్వహిస్తామని తెలిపారు. సభా స్థలాన్ని ఖమ్మం కలెక్టర్ ముజ్మమిల్‌ఖాన్, ఖమ్మం సీపీ సునీల్‌దత్ తదితరులతో కలిసి ఆయన ఇటీవల పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు చరిత్రలోనే తొలిసారిగా ఆగస్టు 5న సాగర్ జలాలను విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కవైపు కృష్ణా జలాలు, మరోవైపు గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ సహా ఖమ్మం జిల్లాలో ఆగస్టు 15 నాటికి ప్రవహించ నున్నాయని తెలిపారు. అలాగే రైతు రుణమాఫీకి సంబంధించి కూడా సీఎం రేవంత్‌రెడ్డి వైరా సభలో స్పష్టమైన ప్రకటన చేస్తారని చెప్పారు. ఆగస్టు 15న రైతు దినోత్సవంగా జరుపుకోబోతున్నామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత ప్రాంతంలో సీఎం బహిరంగ సభ నిర్వహించేందుకు ఆయన కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నీటి పారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధి/గంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం, మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహణ కోసం జాతీయ ఫ్రేమ్ వర్క్‌పై పద్ధతులు, మార్గదర్శకాలను అధ్యయనం చేయడానికి, సిఫారసు చేయడానికి ఈ కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాదు.. తెలంగాణలోని రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పునరుద్ధరణ కోసం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. తెలంగాణ నీటిపారుదల రంగా అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేబినెట్ సబ్ కమిటీలో.. మంత్రులు సహా అధికారులు సభ్యులుగా ఉన్నారు. పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఐ అండ్ సీఏడీ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. నీటిపారుల రంగంపై ఈ కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి సిఫారసు చేయనుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటిపారుదల శాఖ మంత్రివర్గ ఉప సంఘం ఆగష్టు 9వ తేదీన సమావేశం కానుంది. రాష్ట్రంలోని జలాశయాలు.. వాటి పరిస్థితి, పునరుద్ధరణ అంశాలపై పరిశీలన చేసి సిఫారసులు చేయనుంది. కేంద్ర జల వనరుల శాఖ సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు తొలి సమావేశం నిర్వహించనున్నారు.

## బంగ్లాలో ఆరని ఆగ్రహజ్వాలలు

అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో యువ నటుడు శాంతో, దర్శకుడైన అతడి తండ్రిని అతికిరాతకంగా చంపేశారు. నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడినుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. జషోర్ జిల్లాలో అవామీలీగ్ నేతకు చెందిన హోటల్‌కు అల్లరిమూకలు నిప్పుపెట్టిన ఘటనలో 24 మంది సజీవ దహనమయ్యారు. మూడు వారాల ఆందోళనల్లో ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 440కి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 109 మంది మృతి చెందారు. ఇదిలాఉంటే.. రాజకీయ సంక్షోభం తలెత్తిన బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి మహమ్మద్ యూనస్ నేతృత్వం వహించనున్నారు. ఆయన నోబెల్ శాంతి పురస్కార గ్రహీత. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా వైదొలగాల్సి రావడంతో అధ్యక్షుడు మొహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ఉదయం పార్లమెంటును రద్దు చేశారు. తొలుత తాత్కాలిక పరిపాలన యంత్రాంగం ఏర్పాటుకు, తర్వాత కొత్తగా ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగమం చేశారు. యూనస్‌ను సారథిగా నియమిస్తున్నట్లు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఆయన ప్రకటన వెలువరించారు.

హసీనాను బంగ్లాకు అప్పగించండి

భారత్‌ను కోరిన బంగ్లా సుప్రీం బార్ అధ్యక్షుడు

తప్పని పరిస్థితుల్లో బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి షేక్ హసీనా వైదొలిగారు. అనంతరం సోదరి షేక్ రెహనాతో కలిసి ఆమె భారత్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత వీరు లండన్ వెళ్లేందుకు చేసిన ప్రయత్నాలు అయితే ఫలించలేదు. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది. అలాంటి వేళ.. బంగ్లాదేశ్‌లో సరికొత్త డిమాండ్ ప్రారంభమైంది. షేక్ హసీనాతోపాటు ఆమె సోదరిని వెంటనే అరెస్ట్ చేసి బంగ్లాదేశ్‌కు అప్పగించాలని భారత్‌ను ఆ దేశపు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) అధ్యక్షుడు ఏఎం మహబూబ్ ఉద్దీన్ ఖోకాన్ డిమాండ్ చేశారు. ఢాకాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మహబూబ్ ఉద్దీన్ ఖోకాన్ మాట్లాడుతూ.. పొరుగనున్న భారత్‌తో సానుకూల సంబంధాలు కొనసాగించడం తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ అల్లర్లలో వందలాది మంది ప్రజలు మరణించారన్నారు. అందుకు షేక్ హసీనా పూర్తి బాధ్యత వహించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోదరితోపాటు ఆమెను అరెస్ట్ చేసి బంగ్లాదేశ్‌కు తిరిగి పంపాలని భారత్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. దేశంలో అత్యయక స్థితిని విధించవద్దంటూ బంగ్లాదేశ్ నేషలిస్ట్ పార్టీ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో బంగ్లాదేశ్ నేషలిస్ట్ పార్టీ అనుకూలురుతోపాటు షేక్ హసీనా వ్యతిరేకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాజకీయ వ్యవహారాల్లో క్రియాశీలంగా వ్యవహరించిన సుప్రీంకోర్టు జడ్జిలు.. తమ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా షేక్ హసీనా ప్రభుత్వ హయాంలో నియమించిన వివిధ సంస్థల అధినేతలు, ఉన్నతాధికారులను కూడా రాజీనామా చేయాలనే పేర్కొన్నారు. రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయాలంటూ దేశవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. దీంతో ఆగస్ట్ 5వ తేదీన తప్పని సరి పరిస్థితుల్లో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. దేశంలో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్త ఆందోళనలు మొదలైనాయి. ఆ క్రమంలో షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ్యవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. అందులోభాగంగా ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు భారీగా చేపట్టిన విషయం విధితమే. మరోవైపు బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ రద్దు చేశారు. ఆ క్రమంలో మధ్యంతర ప్రభుత్వం కొలువు తీరనుంది. ఈ ప్రభుత్వాన్ని నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, బ్యాంకర్ ప్రొ.యూనస్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక జైలు నుంచి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్ పర్సన్, మాజీ ప్రధాని బేగం ఖలీదా జియా జైలు నుంచి విడుదలయ్యారు.కాగా బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితులపై ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక గురువు, సద్గురు జగ్గీ వాసుదేవన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లోని హిందువులను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలనిప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలు బంగ్లాదేశ్ అంతర్గత విషయం కాదని పేర్కొన్నారు. మన పొరుగునున్న మైనార్టీల భద్రత కోసం సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు. వారికి అండగా నిలవకుంటే భారత్ ఏ నాటికి మహాభారత్ అవదని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు ఈ దేశంలో భాగమైన ప్రాంతం.. పొరుగు ప్రాంతంగా మారిందని గుర్తు చేశారు. ఈ దురాగతాల నుంచి మనజాతికి చెందిన వారిని రక్షించడం మన బాధ్యత అని జగ్గీ వాసుదేవన్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లోని 27 జిల్లాలో గల హిందువుల నివాసాలు, వారి వ్యాపార సంస్థలపై దాడులు, లూటీలు చేశారని వార్తలు వస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు సంబంధించి సంస్కరణలు అమలు చేయాలని దేశవ్యాప్త ఆందోళనకు విద్యార్థులు పిలుపునిచ్చారు. దేశ ప్రజలు మద్దతు ప్రకటించారు. దీంతో దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు, నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆ క్రమంలో వందల మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది.



జగిత్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా నూతనంగా నియామకం అయిన పద్మారావు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు. వారి వెంట అరుణ్ కుమార్ ఉన్నారు.

## మోరపెల్లి అంగన్వాడీ సెంటర్లో జరిగిన తల్లిపాల వారోత్సవాలు



జగిత్యాల రూరల్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):

రూరల్ మండలం మోరపెల్లి లో అంగన్వాడీ సెంటర్ లో జరిగిన తల్లిపాల వారోత్సవాలు.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జగిత్యాల సింగిల్ విండో అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, మరియు ప్రత్యేక అధికారి డా. నరేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి లు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ ప్రసవించిన ప్రతి తల్లి తన బిడ్డకు అరగంటలోపు వచ్చే ముర్రుపాలను విధిగా పట్టించాలని దానివల్ల బిడ్డకు ఆరు నెలల వరకు ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా కావలసిన వ్యాధి నిరోధక శక్తిని అందించినవారవుతారు, మరియు పాలు పట్టే విధానం మరియు వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాణి, జమున, శైలజ మరియు ఆశా వర్కర్లు సత్యవాణి, హేమలత, రేవతి, మరియు కరోబార్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్త వహించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి



జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు):

పచ్చదనం- పచ్చదనం కార్యక్రమములో భాగముగా హనుమాన్ వాడ మరియు జగిత్యాల పట్టణంలోని వివిధ ఏరియాలో నీరు నిలిచి ఉన్న ప్రదేశములలో దోమ లార్వా ను నిర్మూలించుటకు గాను గంబుసీయ చేపలను వదలడం జరిగినది. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల ప్రబలకుండా పట్టణ ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఇంటి పరిసరములు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలు వాడాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలని, ఇంటి నుండి వెలువడిన చెత్తను తడి మరియు పొడిగా వేరు చేసి మున్సిపల్ వాహనము నకు మాత్రమే అందించాలని, బహిరంగ ప్రదేశాలలో వేయరాదని, కావున ప్రజలు పట్టణమును స్వచ్ఛ జగిత్యాల గా మార్చుటకు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు కూతురు పద్మ (శేఖర్), దుర్గయ్య, చుక్క నవీన్, అధికారులు, ఆర్.పిలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

# పోలీసులు సివిల్ తగదాల్లో తలదూర్చడంతో అది తప్పు అని వివరణ ఇస్తున్న న్యాయవాదులపై వరుస దాడులు

## న్యాయవాదులపై పోలీసులు చేస్తున్న దాడులపై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించాలి

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్

కరీంనగర్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):

నగామ, సిరిసిల్ల కోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదుల పై అక్కడి స్థానిక పోలీసులు చేసిన దౌర్జన్యానికి, దాడికి నిరసనగా బుధవారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక సివిల్ కేసు విషయంలో జనగామ కోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న దంపతులు అమృత రావు, కవిత లు జనగామ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా అక్కడి ఇన్స్పెక్టర్ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా తిరిగి వెళ్లిపోతున్న న్యాయవాద దంపతులను బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తరలించి అమృత రావు అనే న్యాయవాది పై దాడి చేయడమే కాకుండా అతని భార్యయైన కవిత అనే మహిళ న్యాయవాది పై కూడా మగ పోలీసులు చేయి వేయడాన్ని తీవ్రంగా పరిగణించి రాష్ట్ర డి.జి.పి తక్షణమే స్పందించి దౌర్జన్యానికి పాల్పడ్డ సంబంధిత పోలీసులను సస్పెండ్ చేసి వారి పై కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే సిరిసిల్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సురభి సత్యనారాయణ రావు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కు వివరిస్తే అక్కడి ఇన్స్పెక్టర్ ఇలాంటి కోర్టు ఉత్తర్వులు ఎన్నో వస్తుంటాయి, వాటిని మేము పట్టించుకోమని ఉత్తర్వును చింపి వేసి ఆ సీనియర్ న్యాయవాదనే చూడకుండా పరుష పదజాలంతో దూషించిన తంగళ్లపల్లి ఇన్స్పెక్టర్ పై నేటికి చర్యలు తీసుకోకపోవడంతో ఆంతర్యం ఏమిటో రాష్ట్ర డి.జి.పి సమాధానం చెప్పాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కోర్టుకు చెందిన రవి కుమార్ అనే న్యాయవాది పై కూడా ఇలాగే పోలీసులు దాడి చేసిన సంఘటన మరువక ముందే మళ్లీ ఈ రెండు సంఘటనలు జరగటం పోలీసులు అత్యుత్సాహానికి నిదర్శనమని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ వరుస సంఘటనల పట్ల రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు వెంటనే స్పందించాలని, దాడులకు పాల్పడ్డ సంబంధిత పోలీసులను విధుల నుండి తొలగించి వారి పై కేసులు నమోదు చేయాలని, భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని, తీసుకొని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులను స్థంబింపచేసి విధులు బహిష్కరించి అన్ని కోర్టుల ముందు టెంట్ లు వేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పోలీసుల ఆగడాలకు వ్యతిరేకంగా దీక్షలు, ధర్నాలు చేస్తామని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి. రఘువీర్, జాయింట్ సెక్రటరీ భీమ సాహెబ్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రటరీ మడిపెల్లి రవి, మహిళ ప్రతినిధి రేణుక, కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, సీనియర్ న్యాయవదులు కుసుంభ కృష్ణ రావు, పెంచాల ప్రభాకర్ రావు, పురెళ్ల రాములు, లింగంపల్లి నాగరాజు, నర్సింగ్, స్వామి, తేజ్ దీప్ రెడ్డి, మోబిన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నోబుల్ గ్రహీత యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం

### – నేడు ప్రమాణం

నోబెల్ శాంతి పురస్కార గ్రహీత మహమ్మద్ యూనస్ 2012 నుంచి 2018 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో కాలెడోనియన్ విశ్వవిద్యాలయానికి కులపతి (ఛాన్సలర్)గా ఉన్నారు. చిట్టగాంగ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగా సేవలందించి, బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతి కోసం కృషిచేశారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థిక వేత్త. మైక్రోఫైనాన్స్ బ్యాంక్ ద్వారా లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి విముక్తి కలిగించిన ఘనతను సాధించారు. అందుకు 2006లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులూ ఆయన్ను వరించాయి.

## భద్రాచలంలో ఏకధాటిగా వర్షం

### – గోదావరిలో పెరుగుతున్న నీటిమట్టం

భద్రాచలం(ప్రజామంటలు):
భద్రాచలంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. దీంతో పరిసర ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం వద్దకు భారీగా వరదనీరు చేరింది. అన్నదాన సత్రం పక్కనే ఉన్న డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. పడమర మెట్ల వైపు మోకాలు లోతు నీరు చేరడంతో భక్తులు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. కరకట్ట వద్ద లూయిస్‌ను మూసి ఉంచడంతో వర్షపునీరు డ్రైనేజీ గుండా గోదావరిలో కలవడం లేదు. దీంతో కాంప్లెక్స్‌లో వర్షపునీటితో పాటు మురుగు చేరింది. కరకట్ట విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న మోటార్లను ఆన్ చేయడంతో మురుగునీటిని డంపింగ్ చేస్తున్నారు. సమీపంలోని దుకాణాల్లోకి వర్షపునీరు చేరడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం మళ్లీ క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లోని ఇంద్రావతి వైపు నుంచి వరద చేరుతోంది. దీంతో నీటమట్టం పెరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



## సైబర్ మోసాల, నూతన చట్టాలు గురించి అవగాహన



గొల్లపల్లి ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రైతు వేదికలో గొల్లపల్లి పోలీస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం, కళాబృందం తో కలిసి ట్రాఫిక్ నియమాలు గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాల, నూతన చట్టాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ....జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునితెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటో లు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసు కోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదం జరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరు వాహన నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్సై సతీష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, షీ టీమ్ ఏఎస్ఐ వలీ బెగ్, శ్రీనివాస్, షి టీమ్, కళాబృందం సభ్యులు కమల్, రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించిన విషయమై చర్యల కోసం వినతి..




జమ్మికుంట ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం ప్రక్కనున్న సర్వే నెం.467 ప్రభుత్వ స్థలాన్ని బుర్ర లక్ష్మి భర్త కనుకయ్య కబ్జా చేసి 15 రోజుల క్రితం ప్రహరీ గోడ నిర్మించినారు. ఇందుకు మున్సిపల్ అధికారులు అనుమతించారు. ఈ సర్వే నెంబర్ ప్రక్కనే ఉన్న వ్యక్తి పట్టాదారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినారు.ప్రక్కనే ఉన్న సర్వే నెం. 654 పట్టాదారు స్థల విషయమై బుర్ర కనుకయ్య గండికోట సమ్మయ్య మరియు ఎం.ఏ హుస్సేన్ మద్య కోర్టులో వివాదం జరుగుచున్నది.21-02-2018 అడ్వకేట్ కమీషనర్ ఆద్వర్యంలో ఈ రెండు సర్వే నెం.467,654 స్థలాన్ని రెవెన్యూ అధికారులు కొలతలు వేసినారు.467 సర్వే నెంబర్ లోని 0.09 గుంటల స్థలం ధర్మారం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ స్థలంగా నిర్ణయిమచినారు. అడ్వకేట్ జనరల్ కు ప్రభుత్వ స్థలమని రెవెన్యూ అధికారులు రిపోర్టు ఇచ్చినారు. ఇదే స్థలంలో ప్రభుత్వ స్థలంగా నిర్ణయించినారు. 0.09 గుంటల స్థలాన్ని పట్టాదారు కబ్జా చేసాడు. ఇందు కోసం జమ్మికుంట డిప్యూటి తహశీల్దార్ సమ్మయ్య గారు ప్రభుత్వ స్థలాన్ని సర్వే నెంబర్ 467ను ప్రైవేట్ స్థలంగా తప్పుడు రిపోర్టుతో మున్సిపల్ అధికారులకు రిపోర్టు ఇచ్చినారు. దీనితో ప్రభుత్వ స్థలాన్ని అధికారుల సహకారంతో కబ్జా చేసినారని మాకు తెలిసింది. ఈవిషయమై పూర్తిగా పరిశీలించి ప్రభుత్వ స్థలమైన (467) సర్వే నెంబర్ను కాపాడాలని నిర్మించిన గోడను కూలగొట్టాలని కోరుచున్నాము. 467 ప్రభుత్వ స్థలంగా 2018 లో మండల సర్వేయర్ అడ్వకేట్ జనరల్ అందజేసిన లేఖను జతపరుస్తున్నాను.స్థల ఆక్రమణలపై పత్రికలలో వచ్చిన వార్తను జతపరుస్తున్నాను. అడ్వకేట్ జనరల్కు రెవెన్యూ సర్వేయర్ ఇచ్చిన నక్షను జతపరుస్తున్నాను.

# బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్



జమ్మికుంట ఆగస్ట్ 07 (ప్రజామంటలు): జమ్మికుంట పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టించి విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులను అన్ని విధాల దోపిడీ చేస్తున్న బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనోత్పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై సాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన ఉత్పత్తి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వహరిస్తున్నాయని, ఎలాంటి రక్షణ చట్టం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలకు విత్తనాలను అందిస్తున్న రాష్ట్రం నదేనన్నారు.ఇక్కడి వాతావరణం సమ శీతోష్ణస్థితి కారణంగా విత్తనాలను గత రెండు దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్నారన్నారు. విత్తన రైతులకు పటిష్ట చట్టం లేకపోవడం వలన విత్తన కంపెనీల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. 1966 లో చేసిన చట్టమే నేటికీ అమలు అవుతుందని, ఆనాడు విదేశాల నుండి దిగుమతి కోసం చేసిన చట్టమని ఇప్పుడు మనం ఎగుమతి చేసే స్థాయికి వచ్చామని పటిష్ట రైతు రక్షణ చట్టం అవసరం అన్నారు. రాష్ట్రంలో పత్తి విత్తనాలు వరి విత్తనాలు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే రైతులు ఉన్నారన్నారు.పంట నష్టపోయిన రైతులకు కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలన్నారు. జర్మనేషన్ టెస్టు రైతుల ముందే చేయాలని డిమాండ్ చేశారు. లాభాలన్నీ కంపెనీలకు వెళితే నష్టాలు రైతులు అనుభవిస్తున్నారని తద్వారా విత్తనోత్పత్తి రైతులు ఆత్మహత్యలు కూడా ఈ కాలంలో బాగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విత్తన కంపెనీలు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఉత్పత్తి ఒప్పందం కంపెనీ రైతులతో చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ప్రమోటర్లను నియమించుకొని వారిద్వారా రైతులతో విత్తన ఉత్పత్తి సాగిస్తున్నాయన్నారు. విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయని, రైతుల నుండి సేకరించే విత్తనాలకు న్యాయమైన ధర నిర్ణయించకుండా కంపెనీలు దోపిడీ చేస్తున్నాయన్నారు రైతు నుండి విత్తనం సేకరించిన తర్వాత మూడు మాసాలైన డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. గద్వాల జిల్లాలో 50వేల ఎకరాలలో నాణ్యతలేని ఆడ,మగ విత్తనాలు ఇవ్వడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు.

నాణ్యత లేని విత్తనాల మూలంగా ఏటా ఆరు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి అన్నారు. తద్వారా రైతులు పెట్టుబడిని సైతం నష్టపోతున్నారని, 2014 నుండి మార్చి 24 వరకు వేల కేసులను విజిలెన్స్ శాఖ పట్టుకుందన్నారు. అయినప్పటికీ అధికారుల అండదండలతో కల్తీ విత్తన వ్యాపారం కొనసాగుతూనే ఉందన్నారు. రాష్ట్రాన్ని విత్తన గోదాముగా మారుస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విత్తన ఉత్పత్తి అభివృద్ధికి ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. విత్తన రైతుకు సాంకేతిక సలహాలు,వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలని డిమాండ్ చేశారు.పంట వేయడానికి ముందే విత్తన సేకరణ ధరను నిర్ణయించి అమలు చేయాలన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించాలన్నారు. విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం కంపెనీలే చెల్లించాలన్నారు. విత్తన రైతులకు శాస్త్రవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇప్పించాలన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విత్తన రైతులకు పెట్టుబడికి అనుగుణంగా బ్యాంకులో సహకార సంఘాలు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కురి వాసుదేవ రెడ్డి, చల్లారపు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు, గుండేటి వాసుదేవ్, సహాయ కార్యదర్శి శీలం అశోక్, జునూతుల జనార్దన్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చేలుపూరి రాములు, కాయిత లింగారెడ్డి,రమాదేవి, పిట్టల తిరుపతి, దాసరి మొగిలి, యుగంధర్ రెడ్డి, భీమిరే రాజు, చంద్రమౌళి, నంద రాజయ్య, రజిత, లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విత్తన రైతు ప్రతినిధులు హాజరైనారు.



## ఈనెల 9వ తేదీన జంతర్ మంతర్ వద్ద ధర్నా

### ఢిల్లీకి వెళ్లిన హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎల్కతుర్తి ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
సుప్రీంకోర్టు తీర్పును హర్ష వ్యక్తం చేస్తూ చట్టబద్ధత కేంద్ర ప్రభుత్వం కల్పించడం కోసం మ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆధ్వర్యంలో మహాధర్నాఢిల్లీకి బయలుదేరిన హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ నెల 9వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ఎటువంటి మహాధర్నను విజయవంతం చేయడం కొరకు ఏడుగురు సభ్యులతో కూడినటువంటి సుప్రీం కోర్టు ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ అమలు చేసుకునే వెసులుబాటును కల్పించే తీర్పునివ్వడం హర్ష వ్యక్తం చేస్తూ అలాగే కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత పూర్తిస్థాయిలో కల్పించాలనే విధంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆధ్వర్యంలో జరిగేటువంటి మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు హనుమకొండ జిల్లా నుండి ఢిల్లీకి తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ మరియు మహిళా సమైక్య నాయకురాలు ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమేర బాలస్వామి మాదిగ, మహిళ సమైక్య రాష్ట్ర కార్యదర్శి సాతురి కోమల, హనుమకొండ జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్, జిల్లా కార్యదర్శి పొలిమేర గోపి, జిల్లా నాయకులు గంగారపు యశ్వంత్, ఐలపాక సాగర్, తదితరులు ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఉన్నారు.

## జర్నలిస్టుల దీక్షకు సంఘీభావం పలికి నిమ్మరసం అందజేసిన

### మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం




జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
ఇండ్ల స్థలాల కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు గత ఐదు రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా బుధవారం పలు సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం దీక్ష శిబిరాన్ని సందర్శించి జర్నలిస్టులకు తన సంఘీభావం తెలిపారు. జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం తప్పక పరిష్కరిస్తుందని తనకు విశ్వాసం ఉందని ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లేష్ యాదవ్ కు ఘన సన్మానం



మల్లాపూర్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించిన బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావ్, జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంత, జాతీయ నంది అవార్డు పొందిన గనవేని మల్లేష్ యాదవ్ ని శాలువాతో సత్కరించి జ్ఞాపికని అందించి ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావ్, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావ్, దావ వసంత లు మాట్లాడుతూ మల్లేష్ యాదవ్ జిల్లా వ్యాప్తంగా సామజిక సేవలు అందించి యువకులకు స్ఫూర్తి గా నిలుస్తూ జాతీయ నంది అవార్డు స్వీకరించడం అభినందనీయమని అన్నారు.

## జగిత్యాల మాజీ మున్సిపల్ కమిషనర్ అనీల్ కు 14 రోజుల రిమాండ్ విధించిన జగిత్యాల కోర్టు

జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
గతంలో జగిత్యాల మున్సిపల్ లో అక్రమ భూపత్రాలు సృష్టించాడని మాజీ మున్సిపల్ కమిషనర్ అనీల్ పై అభియోగం. విచారణ చేపట్టిన జగిత్యాల న్యాయస్థానం మాజీ మున్సిపల్ కమిషనర్ అనీల్ కు 14 రోజుల రిమాండ్ విధించింది.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేసిన యశోదారెడ్డి

### ఆగస్టు 8...పాకాల యశోదారెడ్డి జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



ఆమె తెలంగాణ గర్వించ దగిన సాహితీ మూర్తి. తెలంగాణ సజీవ భాషను తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందిన సాహితీవేత్త. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికంలో ప్రసంగం చేసిన తొలి రచయితగా పేరు గడించారు. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు బహు పండిత ప్రశంసా పాత్రాలు అయినాయి. ఆమె పలు రచనలు మన్ననలకు నోచుకున్నాయి. ఆమె ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా పని చేసి గుర్తింపు పొందిన పాకాల యశోదారెడ్డి. “పాకాల యశోదారెడ్డి సంస్కృతాంధ్ర భాషల్లో విదుషీ మణి, పరిశోధకురాలు, సాహిత్య విమర్శకురాలు. వచన కవిత్వం కూడా వ్రాసారు. . ఆమె వేదికలమీద అనర్గళంగా ఉపన్యసించి మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. ఆమె వాగ్ధాటికి శ్రోతలు తన్మయులయ్యే వారు. అచ్చమైన తెలుగు, సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో కూడిన ప్రసంగాలు విన ఇంపుగా ఉండేది. ఆమె దివాకర్ల వేంకటవధాని శిష్యురాలు. 1950 దశకారంభం నుంచే ఆమె ఆలిండియా రేడియోలో “మహాలక్ష్మి ముచ్చట్లు” అని వినిపించేది.

యశోదా రెడ్డి (ఆగష్టు 8, 1929 - అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ గావించారు. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాశారు. కథా సంపుటాలను వెలువరించారు. పాకాల

యశోదారెడ్డి 1929, ఆగష్టు 8 న పాలమూరు జిల్లా ( నాగర్‌కర్నూల్ జిల్లా), బిజినేపల్లిలో సరస్వతమ్మ, కాశిరెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. యశోదారెడ్డి మూడవ తరగతి వరకు మహబూబ్ నగర్ లో, ఉన్నత పాఠశాల విద్యను హైదరాబాద్, నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్య కొనసాగించి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు, సంస్కృత భాషలలో స్నాతకోత్తర విద్య పూర్తి చేశారు. జర్మన్ భాషలో, భాష శాస్త్రంలో డిప్లొమా చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోనే తెలుగులో హరివంశాలు” అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. 1976లో అలీఘర్ విశ్వ విద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. యశోదారెడ్డికి హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు, జర్మన్ భాష తో కూడా పరిచయం ఉండేది. ఆమె భర్త ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పి. టి. రెడ్డి గా సుపరిచితులైన పాకాల తిరుమల్ రెడ్డి. జె.జె.ఆర్ట్ కళాశాలలో చదువుకుని, కొన్నాళ్ళు లాహోర్లో పనిచేసి హైదరాబాదు తిరిగి వచ్చిన తిరుమలరెడ్డి, ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి, పి.టి.రెడ్డి ఆకర్షితుడై 1947లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తిరుమల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించే వారు. పి.టి రెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించ గలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని చేసి అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేది.

1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రాంభించారు. తరువాత రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేసి, ఎందరో పరిశోధకులకు మార్గదర్శియై, 1989లో పదవీ విరమణ పొందారు. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథా సంపుటాలను వెలువరించారు. యశోదా రెడ్డి వందకు పైగా కథలు వ్రాసినా వాటిలో 63 మాత్రమే పుస్తక రూపంలో రావడం జరిగింది. ఆమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో, మావూరి ముచ్చట్లు (1973) కథా సంపుటి 1920-40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950-70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు, ధర్మశాల (2000) కథా సంపుటి 1980-1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్నిఅక్షర బద్ధం చేశారు. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో లిఖించారు.

యశోదారెడ్డి కథలు తెలంగాణ జనజీవన సంస్కృతిను, తెలంగాణా మాండలిక నుడికారానికి అద్దం పడతాయి. ఎచ్చమ కథలకు ముందుమాటలో “ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వీడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని అభిప్రాయడిన యశోదారెడ్డి...తన కథల నిండా తెలంగాణ నుడికారపు సొంపులకు పెద్దపీట వేశారు.

యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాకుండా కవయిత్రిగా కూడా ప్రసిద్ధులే. ఆమె రాసిన కవితలు అనేక పత్రికలలో ముద్రించ బడ్డాయి. స్వయంగా తానే తన కవితలను ‘ ఉగాదికి ఉయ్యాల , భావిక అనే రెండు సంపుటాలగా వెలువ రించారు. మలేషియాలో జరిగిన తెలుగు సమ్మేళనంలో కవయిత్రిగా పాల్గొని, ప్రశంసలందు కున్నారు. పారిజాతా పహరణం, ఉత్తర హరివంశం, తెలుగు సామెతలు, ఆంధ్ర క్రియా స్వరూపమణి దీపిక మొదలగు పుస్తకాలకు సంపాదకత్వం వహించి, విలువైన పీఠికలను రాసి, వెలువరించారు.

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత అకాడమీలలో సభ్యురాలిగా పని చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్, జానపద కళా సాహిత్య సంస్థలతో ఆమెకు అనుబంధం ఉండేది. యశోదారెడ్డి 2007, అక్టోబర్ 7 న హైదరాబాదులో మరణించారు.

# రాజ్యసభలో 12 సీట్లకు ఉపఎన్నిక..

## – షెడ్యూల్ విడుదల

దిల్లీ (ప్రజామంటలు): రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యింది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు ఉండనుంది. సార్వత్రిక ఎన్నికల్లో పలువురు లోక్‌సభ ఎంపీలుగా ఎన్నికవడం, రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి.కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా...తదితర రాజ్యసభ సభ్యులు ఇటీవల ఎన్నికల్లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. ఎన్నికలకు సంబంధించి ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. నామినేషన్లకు ఆగస్టు 21 చివరి తేదీ అని ఎన్నికల సంఘం వెల్లడించింది.

## బీఆర్‌ఎస్‌ను భాజపాలో

# విలీనం చేయడంలేదు

### - పుకార్లు నమ్మొద్దు - మీడియా సంస్థలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం:కేటీఆర్

హైదరాబాద్ (ప్రజామంటలు): బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు.. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం? కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.



**చేనేతకు మళ్లీ గడ్డు రోజులు**

నరాలను పోగులుగా చేసి.. తమ రక్తాన్ని రంగులుగా వేసి.. గుండెలను కండెలుగా మార్చి.. చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. పేగులను వస్త్రాలుగా అందించి.. మనిషికి నాగరికతను అద్దిన.. చేనేత కార్మికులందరికీ.. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాలపాటు దగాపడ్డ చేనేతరంగానికి బీఆర్ఎస్ పదేళ్ల ప్రగతి ప్రస్థానం..దేశ చరిత్రలోనే ఓ స్వర్ణయుగం అని పేర్కొన్నారు.నేత కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు.. మగ్గానికి మంచిరోజులు తెచ్చిన దార్శనికుడు.. వినూత్న పథకాలకు శ్రీకారంచుట్టిన పాలకుడు.. మన కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. సమైక్యరాష్ట్రంలో ఆరేళ్ల బ్జడెట్ రూ.600 కోట్లే.. బీఆర్ఎస్ పాలనలో ఏడాదికి రూ.1200 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోనే నేతన్నలకు గుర్తింపు, గౌరవం దక్కిందని.. ఎన్నో విప్లవాత్మక పథకాలకు చిరునామా మన తెలంగాణ అని తెలిపారు.దేశంలోనే తొలిసారి 50 శాతం సబ్సిడీతో చేనేత మిత్ర తీసుకొచ్చామని.. నేతన్నకు చేయూత పేరుతో త్రిఫ్ట్ ప్రత్యేక పొదుపు పథకం అని కేటీఆర్ తెలిపారు. నేతన్నకు బీమా పేరుతో 5 లక్షల రూపాయల ధీమా, 36 వేల మంది నేతన్నల కుటుంబాలకు కొండంత అండ అందించామని చెప్పారు. 10,150 మంది చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రూ.29 కోట్ల రుణాల మాఫీ , చేనేత కళాకారులకు ఆసరా పెన్షన్ తో ఆపన్న హస్తం.. ఇలా పద్మశాలీల ఆత్మగౌరవం పెంచే చారిత్రక నిర్ణయాలనేకం ఉన్నాయని తెలిపారు.సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని గ్గటెక్కించిన యజ్ఞం.. తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమమని కేటీఆర్ తెలిపారు. సిరిసిల్లలో అప్పరెల్ పార్క్ ఏర్పాటు.. ఓ సంకల్పమని పేర్కొన్నారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్.. ఓ సంచలనమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేనేత రంగంలో చిరునవ్వులు చిందించాయని.. కానీ.. కాంగ్రెస్, బీజేపీ పాలనలో బతుకులు ఛిద్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో.. తొలిసారిగా చేనేత వస్త్రాలపై జీఎస్టీ పన్ను విధించారని, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు చేశారని, ఆల్ ఇండియా హ్యాండీక్రాఫ్ట్స్ బోర్డు రద్దు చేశారని, ఆల్ ఇండియా పవర్‌లూమ్ బోర్డు రద్దు చేశారని, చేనేత కార్మికుల త్రిఫ్ట్ పథకం రద్దు చేశారని, హౌస్ కం వర్క్ షెడ్ పథకాల రద్దు చేశారని, మహాత్మాగాంధీ బునకర్ బీమా పథకం రద్దు చేశారని, యార్న్ పై సబ్సిడీ 40 నుంచి 15 శాతానికి తగ్గించారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ పాలనలో.. మళ్లీ చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతినిత్యం చేనేత కార్మికుల కుటుంబాల్లో మరణమృదంగం మోగుతుందని అన్నారు. ఇప్పటికైనా ఇరు ప్రభుత్వాలు కళ్లు తెరవాలని సూచించారు. సంక్షోభం నుంచి చేనేత రంగాన్ని గ్గటెక్కించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో అమలైన పథకాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## వైద్య విద్యార్థులకు జీవో 33తో నష్టం- మాజీ మంత్రి హరీశ్

హైదరాబాద్ (ప్రజామంటలు): కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నాడని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మెడికల్ అడ్మిషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గుడ్డెద్దు చెనులో పడ్డట్టు ఉంది. రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ఆలోచన లేకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుంది. నిన్న మెడికల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ వచ్చింది. మన తెలంగాణ విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసే విధంగా ఆ నోటిఫికేషన్‌లో నిబంధనలు ఉన్నాయి. అంటే మన పిల్లలే మనకు స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉంది. కనీసం అధ్యయనం లేకుండా ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనలు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాల మీద జరిగింది. నియామకాలకు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం మన ఆకాంక్షలను నిజం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో 60 శాతం లోకల్, 40 శాతం నాన్ లోకల్ రిజర్వేషన్లు ఉండే. 70 శాతం లోకల్, 30 శాతం నాన్‌లోకల్‌గా కూడా నింపేవారు. కానీ కేసీఆర్ శ్రద్ధ పెట్టి ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ చేసి 95 శాతం లోకల్‌కు, 5 శాతం ఓపెన్ కోటాగా నిర్ణయించారు. జీవో నంబర్ 124.. 2018లో విడుదల చేశాం. దీని వల్ల రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల్లో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా రిజర్వేషన్లు సాధించాం. గతంలో 40 శాతం మంది పక్క రాష్ట్రం నుంచి వచ్చి ఓపెన్ కోటాలో ఉద్యోగాలు పొందేవారు. కానీ కేసీఆర్ రాష్ట్రపతి, ప్రధానిని కలిసి 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా సవరణలు చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. విద్యాలయాల్లో ప్రవేశాల విషయంలో కూడా మనం సవరణలు చేసుకోవాల్సి ఉండే. కానీ స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో పదేండ్ల పాటు పాత పద్ధతి యథావిధిగా కొనసాగుతుందని చెప్పారు. అంటే 15 శాతం ఓపెన్ కోటా ఉందో.. ఆంధ్రాలో తెలంగాణ విద్యార్థులు, తెలంగాణలో ఆంధ్రా విద్యార్థులు 15 శాతం ఓపెన్ కోటాలో వెళ్లొచ్చని రాష్ట్ర విభజన చట్టంలో చెప్పారు. కాబట్టి మార్చలేకపోయాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. డాక్టర్ కావాలని చాలా మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు కలలు కంటుంటారు. ఆ విధంగా చదివిస్తారు. అలాంటి పిల్లల భవిష్యత్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. 2014కు ముందు తెలంగాణలో మొత్తం 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే.. కేసీఆర్ వచ్చాక ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను 9వేలకు పెంచారు. ఈ ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. పెంచిన సీట్లు తెలంగాణ బిడ్డలకు దక్కేలా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. తెలంగాణలో 2014లో 20 మెడికల్ కాలేజీల్లో 2850 సీట్లు ఉండే. ఈ సీట్లలో 280 సీట్లు ఓపెన్ కోటాలో ఉండే. కానీ మేం బాగా ఆలోచించి తెలంగాణ వచ్చిన తర్వాత 20గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్యను 30 మెడికల్ కాలేజీలకు తీసుకెళ్లాం. తెలంగాణ వచ్చిన నాటికి ఉన్న కాలేజీల్లో 15 శాతం ఓపెన్ కోటా పెడుతాం. మేం పెట్టిన కాలేజీల్లో మాత్రం ఓపెన్ కోటా ఇవ్వలేదు.. 100 శాతం మా పిల్లలకు సీట్లు ఇస్తామని చెప్పి జీవో తీసుకువచ్చాం.. దాంతో 520 సీట్లు తెలంగాణ పిల్లలకు అదనంగా దొరికాయి.

## ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం

ఆదిలాబాద (ప్రజామంటలు): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు.కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# 25సార్లు రక్తదానం, 5 సార్లు రక్తకణాలు దానం చేసిన కోరుట్ల సేవాదళ్ సభ్యుడు ఎండి అబ్బు



జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
పట్టణంలోని గాయత్రి ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భీమారం గ్రామానికి చెందిన 62 సంవత్సరాల వృద్ధురాలు రాజు కి అత్యవసర పరిస్థితిలో బి పాజిటివ్ రక్తం కణాలు అవసరం అవ్వగా ఇట్టి సమాచారాన్ని కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు కు గాయత్రి హాస్పిటల్ మేనేజ్ మెంట్ భూమేష్ సమాచారం ఇవ్వగ వెంటనే స్పందించిన ఎండి అబ్బు ను స్పందించి బి పాజిటివ్ రక్త కణాలు అందించారు. సందర్భంగా గాయత్రి హాస్పిటల్ మేనేజ్మెంట్ భూమేష్ %ఒ% నాగరాజు మాట్లాడుతు అత్యవసర సమయంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాపాయ స్థితిలో ఇబ్బంది పడుతున్నారని కావునయువకులు స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. వరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరమైతే 9966005153 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. సందర్భంగా రక్త దానం చేసిన ఎండి అబ్బు ను గాయత్రి హాస్పిటల్ మేనేజ్మెంట్, భూమేష్. రోగి బంధువులు పలువురు అభినందించారు.

# గల్ఫ్ ఉద్యోగార్థులకు అవగాహన

(రామ కిష్టయ్య సంగన భట్ల)
హైదరాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ అనుబంధ సంస్థ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టాంకాం) సంస్థ హైదరాబాద్ లోని మాసాబ్ టాంక్ మల్లేపల్లి ఐటీఐ ఆవరణలో గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లేవారికి ఒకరోజు ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (పిడిఓటి) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ప్రవాసి సంఘాల ప్రతినిధుల బృందం మంగళవారం మాజీ ఐఎఫ్ఎస్ అధికారి, మాజీ ఇండియన్ అంబాసిడర్ డా. బి.ఎం వినోద్ కుమార్ నాయకత్వంలో వలస కార్మిక నాయకుడు మంద భీంరెడ్డి, తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నంగి దేవేందర్ రెడ్డి, కువైట్ ఎన్నారై కల్యాణి చొప్పల, అబుదాబి ఎన్నారై ప్రియా సింగిరెడ్డి లు 'టాంకాం' ను సందర్శించారు. 'టాంకాం' జనరల్ మేనేజర్ కె. నాగభారతి, మేనేజర్ ఎస్. షబ్న, ఐటీఐ ట్రేనింగ్ ఆఫీసర్ ఎం.బి. క్రిష్ణ యాదవ్ లు 'టాంకాం' కార్యకలాపాలు, శిక్షణ గురించి ప్రతినిధి బృందానికి వివరించారు. ప్రవాసీ కౌశల్ వికాస్ యోజన పథకంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నైపుణ్య అభివృద్ధి పారిశ్రామిక మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నారు. సురక్షితమైన, చట్టబద్ధమైన వలసలకు మార్గాల గురించి విషయ పరిజ్ఞానం, అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఆయా దేశాల సంస్కృతి, భాష, ఆచార వ్యవహారాలు, స్థానిక నియమాలు, నిబంధనలు తెలియజేస్తూ వలస వెళ్లే కార్మికుల విశిష్ట నైపుణ్యాలు (సాఫ్ట్ స్కిల్స్) పెంపొందించుట ఈ శిక్షణ ఉద్దేశమని ట్రైనర్ బిఎల్ సురేంద్రనాథ్ తెలిపారు. రిక్రూట్మెంటు నుండి గల్ఫ్‌లో ఉద్యోగంలో చేరేంత వరకు వివిధ దశల్లో ఎలా మెలగాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ శిక్షణలో తెలుపుతున్నారు. గల్ఫ్ దేశాలలో చట్టాలు, వాటిని అతిక్రమిస్తే వారు వేసే శిక్షలను తెలుపుతున్నారు. ఇంతే కాకుండా ఏ రంగంలో పని చేస్తే ఎంత జీతం వస్తుంది, దానిని ఎలా ఖర్చు పెట్టుకోవాలి, పొదుపు చేసిన డబ్బును కుటుంబ సభ్యులకు ఎలా చేరవేయాలి తదితర విషయలను వివరిస్తున్నారు.








# ఆగస్ట్ 9న ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాల జగిత్యాలలో ఆగస్ట్ 09, 2024 శుక్రవారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ తెలిపారు. ఇట్టి సదవకాశాన్ని డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉపయోగించుకోగలరు. ఇట్టి ఉద్యోగమేళాలో జె పి మోర్గాన్, గోల్డ్‌మన్ సాక్స్, హెచ్ఎస్ బిసి డిలైట్ టిసిఎస్ కంపెనీవారు ఐటీ అండ్ నాన్ ఐటి లలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. ఇట్టి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు కనీస వేతనం సంవత్సరానికి మూడు లక్షల నుండి నాలుగు లక్షల వరకు ఉంటుంది. కాబట్టి డిగ్రీ పూర్తి చేసి ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు రెండు జతల గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్‌లు, ఆధార్ మరియు రెజ్యూమ్‌తో నేరుగా ఉదయం 10 గంటల లోపు ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాల పాత బస్టాండ్ కి రాగలరు. నంబర్ ఆఫ్ జాబ్ ఓపెనింగ్స్ 60 పూర్తి వివరాల కోసం ఎగ్జిక్యూటివ్ మెంబర్ కిరణ్ 9321825558 ను సంప్రదించండి.



# బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమం

జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
బీజేపీ జనగామ కార్యాలయంలో బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకటనర్సింహా రెడ్డి అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్, బీజేవైఎం జిల్లా ప్రభారీ శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఆగష్టు 11 నుండి 14 వరకు తిరంగ యాత్ర నిర్వహించాలని, యువ మోర్చా నాయకత్వం ప్రధాన పాత్ర పోషించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

## ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్థాల

# జోలికి వెళ్ళకూడదు

## స్థానిక సీఐ రాం నర్సింహరెడ్డి

ధర్మపురి ఆగస్ట్ 07 (ప్రజామంటలు):





విద్యార్థులు చిన్నతనం నుండే కష్టపడి చదవాలని, ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని స్థానిక సీఐ రామ్ నర్సింహారెడ్డి అన్నారు.స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ధర్మపురి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు మాదగ ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ట్టి సదస్సులో సీఐ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలతో సమయాన్ని వృధా చేసుకోకూడదని, తెలిసి తెలియని వయసులో నేరాలకు పాల్పడితే బంగారు లాంటి భవిష్యత్తు పాడైపోతుందని సూచించారు. మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసిన, విక్రయించిన, సేవించిన పెద్ద నేరాలు గా భావించడం జరుగుతుందని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే నడిపిన వారితోపాటు వారి తల్లిదండ్రులపై కేసులు నమోదవుతాయని సూచించారు. అలాగే సమావేశంలో సామాజిక సేవకుడు, ఇంపాక్ట్ ట్రైనర్ రేణికుంట రమేష్ విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కల్పించారు. ర్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అది హిట్ అండ్ రన్ కాదు..

## తాగిన మత్తులో రోడ్డుపై పడి చనిపోయాడు

సికింద్రాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):



ఈనెల 2న గాంధీ మెట్రో స్టేషన్ వద్ద జరిగిన హిట్ అండ్ రన్ గా భావించిన ప్రమాద ఘటన పై వాస్తవాలను చిలకలగూడ ఎస్.ఐ. కిషోర్ బుధవారం మీడియాకు వివరించారు. ఆరోజు రాత్రి 7 గంటల సమయంలో గాంధీ మెట్రో స్టేషన్ డివైడర్ పైనుంచి గుర్తుతెలియని యువకుడు (35) తాగిన మైకంలో దూకగా ముషీరాబాద్ వైపు వెళుతున్న హయత్ నగర్ డిపో ఆర్టీసీ బస్సు చివరి భాగం తాకి రోడ్డుపై పడిపోయాడు. దాంతో తల పగిలి చనిపోయాడని ఎస్.ఐ చెప్పారు. ఇందులో బస్సు డ్రైవర్ పొరపాటు ఏమీ లేదన్నారు. బస్సు వచ్చే సమయంలోనే మెట్రో డివైడర్ నుంచి యువకుడు రోడ్డుపైకి దూకిన దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు అయ్యాయని అన్నారు. మృతుడి వివరాలు ఇప్పటివరకు లభించలేదన్నారు.





# జిలుగుల గ్రామంలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఎల్కతుర్తి ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో స్వేచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రతి ఒక్కరూ వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులు వస్తాయి కాబట్టి ఇంటి ముందట కానీ ఇంటి వెలపలా కానీ వర్షం నీరు ఆగకుండా చూసుకుంటూ ఎవరి ఇంటిని వారే శుభ్రం చేసుకుంటే ఎలాంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని తెలిపారు ప్రతి ఒక్కరూ ఇంటిముందు మొక్కలు నాటుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండిఓ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రావుల రమేష్ ,బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సకినే సంతాజి ,గోలి రాజేశ్వరరావు, తంగళ్ళపల్లి రమేష్, పాక రమేష్, గొర్రె మహేందర్, డాక్టర్ రమేష్ బాబు, అంబాల స్వామి, హింగే శ్రీకాంత్, అంచనగిరి వెంకటేష్, గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్, కారోబార్ హైమద్ పాషా, రావుల గుండయ్య, ముచ్చ బుచ్చిరెడ్డి ,రావుల లక్ష్మణ్, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కు వెళ్లేవారికి అవగాహన శిక్షణ

హైదరాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):





తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ అనుబంధ సంస్థ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టాంకాం) సంస్థ హైదరాబాద్ లోని మాసాబ్ టాంక్ మల్లేపల్లి ఐటీఐ ఆవరణలో గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లేవారికి ఒకరోజు ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (పిడిఓటి) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ప్రవాసి సంఘాల ప్రతినిధుల బృందం మంగళవారం మాజీ ఐఎఫ్ఎస్ అధికారి, మాజీ ఇండియన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ నాయకత్వంలో వలస కార్మిక నాయకుడు మంద భీంరెడ్డి, తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నంగి దేవేందర్ రెడ్డి, కువైట్ ఎన్నారై కల్యాణి చొప్పల, అబుదాబి ఎన్నారై ప్రియా సింగిరెడ్డి లు 'టాంకాం' ను సందర్శించారు. 'టాంకాం' జనరల్ మేనేజర్ కె. నాగభారతి, మేనేజర్ ఎస్. షబ్నా, ఐటీఐ ట్రేనింగ్ ఆఫీసర్ ఎం.బి. క్రిష్ణ యాదవ్ లు 'టాంకాం' కార్యకలాపాలు, శిక్షణ గురించి ప్రతినిధి బృందానికి వివరించారు. ప్రవాసీ కౌశల్ వికాస్ యోజన పథకంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నైపుణ్య అభివృద్ధి పారిశ్రామిక మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నారు. సురక్షితమైన, చట్టబద్ధమైన వలసలకు మార్గాల గురించి విషయ పరిజ్ఞానం, అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఆయా దేశాల సంస్కృతి, భాష, ఆచార వ్యవహారాలు, స్థానిక నియమాలు, నిబంధనలు తెలియజేస్తూ వలస వెళ్లే కార్మికుల విశిష్ట నైపుణ్యాలు (సాఫ్ట్ స్కిల్స్) పెంపొందించుట ఈ శిక్షణ ఉద్దేశమని ట్రైనర్ బిఎల్ సురేంద్రనాథ్ తెలుపారు. రిక్రూట్మెంటు నుండి గల్ఫ్‌లో ఉద్యోగంలో చేరేంత వరకు వివిధ దశల్లో ఎలా మెలగాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ శిక్షణలో తెలుపుతున్నారు. గల్ఫ్ దేశాలలో చట్టాలు, వాటిని అతిక్రమిస్తే వారు వేసే శిక్షలను తెలుపుతున్నారు. ఇంతే కాకుండా ఏ రంగంలో పని చేస్తే ఎంత జీతం వస్తుంది, దానిని ఎలా ఖర్చు పెట్టుకోవాలి, పొదుపు చేసిన డబ్బును కుటుంబ సభ్యులకు ఎలా చేరవేయాలి తదితర విషయలను వివరిస్తున్నారు.

# సంజీవనికి ప్రతి రూపం తల్లి పాలే

## వేంపల్లి లో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

మల్లాపూర్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):



మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో అంగన్వా డి టీచర్స్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి నుండి వచ్చే ముర్రిపాలు సంజీవని గా పని చేస్తాయని అన్నారు. అంగన్వాడి ద్వారా అందించే పప్పు పౌష్టికాహారం గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం బడి ఈడు పిల్లలకు అక్షర బ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంజిత్ ఏఎన్ఎం కోమల, ఏఎల్ హెచ్ పి. శైలజ అంగన్వాడి టీచర్స్ అచ్చ నర్మద, భాగ్యలక్ష్మి, జ్యోతి, ఆశ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నూతనంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్. వసంత

జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
జనగామ జిల్లా నూతన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా ఎం వసంత పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ కు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన మొగులప్ప నారాయణపేటకు బదిలీపై వెళ్లారు. కాగా జిల్లాకు వచ్చిన ఎన్. వసంత గతంలో ఇక్కడ పనిచేసే వికారాబాద్ వెళ్లి జనగామకు వచ్చారు.

## నల్లా నరసింహులు జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించాలి



జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
చేనేత అంతర్జాతీయ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్లా నరసింహులు జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అలాగే స్మారక భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్,పోపా పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న జిల్లా కలెక్టర్ కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జనార్దన్ మాట్లాడుతూ.... నల్ల నరసింహులు నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో గుర్తించి తెలంగాణ టైగర్ బిరుదును ఇవ్వాలని అన్నారు. రజాకార్లను అంతమొందించడానికి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజల మాన ప్రాణాలను కాపాడిన గొప్ప త్యాగదనుడు నల్లా నరసింహులు అని వారి సేవలను కొనియాడారు.



## బీజేపీ ఎస్సీ మోర్చా నేత మాతృమూర్తి మృతి పరామర్శించిన బీజేపీ నేతలు

సికింద్రాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
జేపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు గంధమాల రమేశ్ మాతృమూర్తి లక్ష్మీ (70) అనారోగ్యంతో నిన్న మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎన్డీఎమ్ఏ మాజీ ఉపాధ్యక్షులు మర్రి శశిధర్ రెడ్డి బుధవారం గంధమాల స్పందన, రమేశ్ ల ఇంటికి వచ్చి, కుటుంబసభ్యులను పరామర్శించారు. కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధమాల స్పందన రమేశ్ ఫ్యామిలీ మెంబర్స్ కు సంతాపం తెలిపారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర యువనేత మర్రి పురూరవరెడ్డి, సురేశ్, కృష్ణ, గుంటి సత్యనారాయణ, వికాస్, నరేశ్, పిట్ల శ్రీనివాస్,బొజ్జ నర్సింగ్ రావు పాల్గొన్నారు.



జనగామ జిల్లా లింగాలఘనపురం కొత్తపల్లి గ్రామములో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అంగన్వాడి ఫస్ట్ ,సెకండ్ కేంద్రాన్ని సందర్శించి తల్లులకు తల్లిపాల శ్రేష్టత మీద అవగాహన సదస్సు. పాల్గొన్న అంగన్వాడీ టీచర్లు ఇందిరా, సరోజిని,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ,గర్భిణీలు బాలింతలు, తల్లులు, ఆయాలు.



## సస్పెండ్ చేసిన కండక్టర్ శంకర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జనగామ డిపోలో దర్నా

జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు): ఆర్టీసీ బస్సులో కొన్ని సీట్లు కొంతమందికి కేటాయిస్తారనే సంగతి తెలిసిందే. ఆయా సీట్లలో వారు వచ్చినప్పుడు వేరు వాళ్ళు కూర్చున్న లేచి వారికే ఇవ్వాలి. వృద్దులు, గర్భిణి స్త్రీలు ఇలా కొందరికి ప్రత్యేక సీట్లు అనేవి ఉంటాయి. ఆలా గర్భిణికి సీటు ఇచ్చినందుకు కండక్టర్ పై సస్పెన్షన్ వేటు పడిన ఘటన జనగామలో చోటు చేసుకుంది. జనగామ బస్సులోకి ఓ గర్భిణి బస్సు ఎక్కింది. అప్పటికే బస్సు నిండిపోయి ఉండటంతో గర్భిణికి సీటు ఇవ్వాలని ఓ మహిళా ప్రయాణికురాలిని కండక్టర్ శంకర్ కోరాడు. కానీ అందుకు ఆ మహిళా ప్రయాణికురాలు నిరాకరించింది. దీంతో కండక్టర్‌కు, మహిళా ప్రయాణికురాలికి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మహిళా ప్రయాణికురాలు మధ్యలోనే దిగిపోయింది. మధ్యలోనే బస్సు దిగిన ఆ ప్రయాణికురాలు వెంటనే ఆర్టీసీ అధికారులకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఫిర్యాదు చేసింది. దీనిపై జనగామ డిపో మేనేజర్ స్వాతి స్పందించారు. ఎలాంటి విచారణ జరిపించకుండా సదరు కండక్టర్ ను విధుల నుంచి తొలగించినట్లు మెమో జారీ చేశారు. దీనిని నిరసిస్తూ డిపో కండక్టర్లు ఆందోళకు దిగారు. కండక్టర్ శంకర్, అతని కుటుంబ సభ్యులతో కలిసి జనగామ డిపో ముందు ఆర్టీసీ సిబ్బంది బుధవారం ధర్నాకు దిగారు. సస్పెండ్ చేసిన కండక్టర్ శంకర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళనతో బస్సులు డిపోకే పరిమితమయ్యాయి.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టము తల్లిపాల వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో గర్భిణీలకు బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగినది. 9 నెలలు పడిన గర్భిణి డెలివరీ అవగానే ఒక గంట తర్వాత తల్లిపాలు పట్టించాలని చెప్పడం జరిగింది. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలి ముర్రు పాలు తాగించడం ద్వారా బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది మరియు మానసికంగా శరీరకంగా ఎదుగుదల జరుగుతుంది. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం కాబట్టి దాన్ని దృష్టిలో ఉంచుకొని బాలింతలు తమ పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు హెల్త్ సూపర్వైజర్ ఏంఎల్హెచ్ పి, ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్స్ చిన్నగంగు, త్రివేణి, పద్మావతి, నీలిమ మరియు వివో లు అప్సర,లక్ష్మి, రుక్షాన, ఆశలు వినోద, సుప్రియ, వనిత, ప్రమీల, పాల్గొన్నారు.

## ఇన్నోవేటర్స్ గా వెలుగొందాలి

జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):




చదువుతో నిమిత్తం లేకుండా సరికొత్త ఆవిష్కరణలతో విభిన్న అంశాలను సులభతరమైన పద్ధతుల్లో కనుగొనే వాళ్ళనే ఇన్నోవేటర్స్ అంటారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇన్నోవేటర్స్ ప్రచార కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఠశాల నుండి నెహ్రూ పార్క్ వరకు ఫ్ల కార్డ్ లను చేతబూని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి విద్య అవసరం లేకుండా తెలివి తేటలతో ప్రతిభా పాటవాలను వినియోగించి సరికొత్త ఆవిష్కరణలతో విభిన్న అంశాలను సులభతరమైన పద్ధతుల్లో చేపట్టే విధంగా కనుగొనడమే ఇన్నోవేటర్స్ అంటారన్నారు. ప్రతి ఒక్కరిలో సృజనాత్మకథ నిబిడీకృతమై దాగి ఉంటుందని దానిని వెలికితీసే ప్రక్రియే ఇన్నివెటర్ కార్యక్రమంగా తెలియజేసారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇన్నోవేటర్ గా రాణించాలంటే మెదడుకు పదును పెట్టే పలు అంశాలను సులభతరమైన పద్ధతుల్లో రూపొందించి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఓ. గౌసియా బేగం, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈ.డి.ఎం. గౌతమ్, ఎస్.ఐ. తిరుపతి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మధు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన తాజా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కొడిమ్యాల ఆగస్ట్ 06 (ప్రజామంటలు):
కొడిమ్యాల మండలం నరసింహులపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంబల్ల నాంపల్లి మంగళవారం రాత్రి మృతి చెందగా అంత్యక్రియలు బుధవారం ఏర్పాటు చేయగా విషయం తెలుసుకున్న చొప్పదండి తాజా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నరసింహులపల్లి గ్రామానికి వచ్చి కంబల్ల నాంపల్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచులు ఏగుర్ల తిరుపతి, బొడ్డు రమేష్, నాయకులు అనిల్, రవి కొమురయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు గ్రామంలో హత్యకు గురైన రాజశేఖర్ గౌడ్

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



కొడిమ్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన రాజశేఖర్ గౌడ్ ను గత మూడు రోజుల క్రితం అతి కిరాతకంగా కొందరు వ్యక్తులు హతమార్చిన విషయం తెలియగా బుధవారం చొప్పదండి తాజా మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పూడూరు గ్రామానికి వచ్చి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించగా మృతుని తల్లి రోదన కంటతడి పెట్టించింది.రాజశేఖర్ గౌడ్ ను అతి కిరాతకంగా ఉన్మాదంగా హత్యచేసిన వారు ఎవరైనా, ఎంతటి వారైనా దోషులకు శిక్ష పడే వరకు మీతో పాటు మేము ఉంటామని మనోధైర్యంగా ఉండాలని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పొనుగోటి కృష్ణారావు, బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొండగట్టు దేవస్థాన మాజీ డైరెక్టర్ ఒల్లాల లింగాగౌడ్, టిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కుంట మల్లేశం, రైతు విభాగం అధ్యక్షులు బండి రాజు, నాయకులు నీలగిరి విద్యాసాగర్ రావు, ఆకునూరి మల్లయ్య, అనిల్, మహేష్, ఆసిమ్ తదితర నాయకులు ఉన్నారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం పై సారథి కళాజాత



జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంపై జనగామ పలు వార్డులలో కళాజాత నిర్వహించారు. స్వచ్ఛధనం పచ్ఛదనం, సీజనల్ వ్యాధులపై తీయనుకోవలసిన జాగ్రత్తలు అలాగే వర్షకాలంలో ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రత,,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని ప్రకృతిని కాపాడుకోవాలని సారధి కళాకారులు తమ ఆట పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో కళాకారుల టీం లీడర్ బానోత్ గణేష్, గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, జనగామ శంకర్, కేమిడి కనకరాజు, పన్నీరు శ్రీనివాస్, కారుపోతుల సోమయ్య, సంజీవ్ నాయక్, బిజ్జూరి చందు, స్వప్న, పద్మ, మమత, చామంతి, రంజాన్ భీ పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి

జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు):
మహిళలకు అన్నిరంగాల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లకు అన్ని రంగాల్లో అమలు చేయాలనే డిమాండ్తో హైద్రాబాద్ లోని గాంధీ భవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆధ్వర్యంలో మహిళా న్యాయం ఉద్యమం పేర నిరసన తెలపగా, జగిత్యాలకు చెందిన మహిళా కాంగ్రెస్ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ.... దేశంలో మహిళలపై జరుగుతున్న హింసను, ఆకృత్యాలను ఆఘాయిత్యాలను వెంటనే నిలుపుదల చేయాలని, మహిళలపై అణచివేత వైఖరి బీజేపీ ప్రభుత్వంలో ఇంకెంత కాలం ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అమలుచేసి కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, మహిళా కాం గ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, రాయికల్ మండల అధ్యక్షురాలు భారతి, జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు అనిత తదితరులున్నారు.



# వర్షకొండలో స్వచ్ఛదనం-పచ్చదనం



ఇబ్రహీంపట్నం ఆగస్టు 07 ( ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో బుధవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ అయినటువంటి ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ మరియు మురుగు నీటి కాలువలు శుభ్రపరచడమైనది. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నవాళ్లు పంచాయతీ కార్యదర్శి, ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, వివోఏ లు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దౌర్జన్యాన్ని సహించేది లేదు



మెట్టుపల్లి ఆగస్టు 07 (ప్రజామంటలు): న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యాన్ని సహించేది లేదని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అన్నారు. సిరిసిల్ల మరియు జనగామ కోర్టు పరిధిలో పోలీస్ వారు సివిల్ కేసులలో జోక్యం చేసుకోవడంతో పాటు, అక్కడి న్యాయ వాదులపై దౌర్జన్యానికి నిరసనగా మెట్ పల్లి కోర్టు లో న్యాయవాదులు విధులు బహిష్కరించి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ%. న్యాయవాదుల పై పోలీసుల జులుం నశించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి రాంపల్లి జగన్, మహిళా రిప్రెజెంటిటివ్ కాజీపేట స్రవంతి, న్యాయవాదులు రాజ్ మహ్మద్, మగ్గిడి వెంకట నర్సయ్య, వద్దేపల్లి శ్రీనివాసన్, బద్దం లక్ష్మారెడ్డి, దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్, కోటగిరి వెంకటస్వామి, ఆకుల సురక్ష, పుప్పాల భానుమూర్తి, ఒగులపు శేఖర్, వాల్గోట్ మహేష్, రాజేష్ శెట్టి, నరహరి, సుధాకర్, రాజేందర్, పవన్, రాజేష్ ఖన్నా, రాజరెడ్డి, గంగారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన

# జిల్లా గ్రంథాలయ పోటీ పరీక్షల విద్యార్థులు



జగిత్యాల ఆగస్ట్ 07 ( ప్రజామంటలు): గ్రంథాలయంలో విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు అందుబాటులో లేవని, గ్రూప్1 మెయిన్స్,గ్రూప్ 2,గ్రూప్ 3 పరీక్షలు త్వరలో ఉన్నందున గ్రంథాలయం లో పాఠ్యపుస్తకాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయ విద్యార్థులకు అవసరమైన వసతులు, పోటీ పరీక్షల పుస్తకాలు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎమ్మెల్యే చొరవతో బిసి, ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు, పుస్తకాలను అందుబాటులో ఉంచడం, మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించడం, ఎమ్మెల్యే డా.సంజయ్ సహాయ సహాయ సహకారాలు గుర్తు చేసుకొని ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులు.

# ఎల్వోసి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు): అర్బన్ మండలం అంబారీ పేట్ గ్రామానికి చెందిన ఊరేడి తిరుమల్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి చేయి ఫ్రాక్చర్ కాగా ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న సందర్భం లో స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సిఎం సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 85 వేల రూపాయల విలువ గల ఎల్ ఓ సి నీ తిరుమల్ కు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు సోహేల్, శేఖర్, సంగేపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత కార్మికులను సన్మానిస్తున్న మల్యాల పద్మశాలి సంఘం నాయకులు



# వృద్ధాశ్రమంలో దుప్పట్లు పండ్లు పంపిణీ

జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు): స్థానిక శివ గాయత్రి వృద్ధాశ్రమంలో స్వర్గీయ తుమ్మ సునీల్ కుమార్ జన్మదిన సందర్భంగా, వారి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం, జరిగింది. జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు లైన్ తాటిపాముల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి లైన్ వడ్లగట్ట శంకర్, కోశాధికారి లైన్ గుండేటి గంగాధర్, చార్టర్ ప్రెసిడెంట్ లైన్ శ్రీరాముల సుదర్శన్, మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,లయన్స్ క్లబ్ సభ్యులు దోపటి దేవదాస్, కట్ల శ్రీనివాస్, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, శివ గాయత్రి వృద్ధాశ్రమ నిర్వాహకులు రంగు రాజయ్య, ఎలిమిల్ల సత్తయ్య, గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను సన్మానించిన భారతీయ జనతా మహిళా మోర్చా



గుంతకల్లు ఆగస్ట్ 07 (ప్రజామంటలు): జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించు కొని భారతీయ జనతా మహిళా మోర్చ ఆధ్వర్యం లో చేనేత కార్మికులకు వారి వృత్తిని ప్రోత్సహిస్తూ చేనేత కార్మికులను శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అండ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ డైరెక్టర్ వనగొంది విజయలక్ష్మి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కళావతి మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు శశికళ అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పట్టణ సెక్రెటరీ శ్రీనివాసులు బిజెపి కార్యవర్గ సభ్యుడు సిరాజుద్దీన్ సుజాతమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆపదలో ఏబి పాజిటివ్ ప్లేట్లెట్స్ దానం చేసిన పొలాస గుండేటి శ్రీనివాస్



జగిత్యాల ఆగస్ట్ 06 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా శ్రద్ధ హాస్పిటల్లో డెంగ్యూ జ్వరంతో ప్లేట్లెట్స్ కౌన్ట్ తగ్గడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న జలజ అనే మహిళ కు అత్యవసర సమయంలో ఏబి పాజిటివ్ రక్తకాణాలు దానం చేసి జలజ ప్రాణాలు కాపాడినందుకు జగిత్యాల శాశ్వత రక్తదాత మోటివేటర్ చింత సుదీర్ తరపున కుటుంబ సభ్యుల తరపున బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తరపున గుండేటి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# డాక్టర్ పి. జితేందర్ సన్మానించిన కొడిమ్యాల మండల దళిత నాయకులు

కొడిమ్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు): కొడిమ్యాల గ్రామ వాస్తవ్యులైన డాక్టర్ పర్లపల్లి జితేందర్ వరంగల్ ఎంజీఎం నుండి కరీంనగర్ సివిల్ హాస్పిటల్ కు అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పై వచ్చినందుకు వారి సేవలు మనకు మరింత చేరువైన సందర్భంగా.... కొడిమ్యాల మండల దళిత నాయకులు దళిత సంఘం ఆధ్వర్యంలో బుధవారం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పర్లపల్లి జితేందర్ ని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, నాయకులు దోమకొండ నరసయ్య, కొత్తూరు స్వామి, ఎలగుర్తి రవీందర్, రామంచ లక్ష్మణ్, పార్లపల్లి ప్రభుదాస్, నేరెళ్ల మహేష్, పార్లపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు

### జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి



జమ్మికుంట ఆగస్ట్ 07 (ప్రజామంటలు): జేపీ జమ్మికుంట టౌన్ సీఐ వరగంటి రవి తన సిబ్బందితో జమ్మికుంట మండలంలో పెట్రోలింగ్ చేస్తుండగా కోరపల్లి గ్రామ సమీపాన రెండు ఇసుక ట్రాక్టర్లు జమ్మికుంట సాయి గార్డెన్ దగ్గర ఒక ఇసుక ట్రాక్టర్ ధర్మారం ప్రాంతంలో నాలుగు ఇసుక ట్రాక్టర్లు మొత్తం 7 ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడగా వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి ట్రాక్టర్లకు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. డ్రైవర్ %చ% ఓనర్ పేర్లు. దూలం వేణు తండ్రి సమ్మయ్య వయస్సు 32, చేపూరి మహేందర్ తండ్రి రామచేంద్రం వయసు32, చేపూరి మహేందర్ తండ్రి రామచేంద్రం వయసు. 32 జీల పరశురాము తండ్రి చెంద్రయ్య వయసు. 32, బొమ్మదేని ప్రవీణ్కుమార్ తండ్రి చెంద్రస్వామి వయసు. 42 ముంజల తిరుపతి తండ్రి రాజమల్లు వయసు. 41, వేల్పుల తిరుపతి తండ్రి ఐలుమల్లు వయసు 45, చంద్రగిరి కుమార్ తండ్రి ఆనందం వయసు. 37.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసిన గీత కార్మికులు



ఇల్లందకుంట ఆగస్ట్ 06 (ప్రజామంటలు): కొత్తకొండ దేవస్థానం మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ గారిని ఆలయంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఈ నెల 18న జరపడానికి బిసి సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాములు గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమౌళి గౌడ్, మరియు బూర నర్సయ్య గౌడ్, ఇల్లంతకుంట సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మోటపోతుల దేవేందర్ గౌడ్, మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, దాసరి రామ్మూర్తి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు చేనేత వస్త్రాలు చిరస్థాయిగా నిలిచి పోవాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అగస్టు7 (ప్రజామంటలు): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో జనగాం బస్ స్టాండ్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధిగా పాల్గొని నేతన్నలకు స్ఫూర్తినిచ్చారు.ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాల్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించి, వస్త్రాల వివరాలను, ధరలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమావేశం లో చేనేత వస్త్ర ధారణ పైన జిల్లా కలెక్టర్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ..... చేనేత వస్త్ర ధారణ భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తి గా ఉండాలన్నారు. జిల్లాలో దాదాపు 18000 ల మంది చేనేత కార్మికులు ఉన్నారని... 2000 చేనేత మగ్గాలకు జియో ట్యాగింగ్ జరిగిందన్నారు. చేనేత కార్మికులకి చాలా మేధా శక్తి ఉంటుందన్నారు.. వస్త్రాల తయారీ లో నేతన్నలు నిరంతరం శ్రమిస్తారని... చేనేత కార్మికులకు వ్యాపారపరం గానే కాకుండా వారికి కుటుంబ పరంగా కూడా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చేనేత వస్త్రాల ఒరిజినలిటీ ని కాపాడుకునే బాధ్యత అందరి మీద ఉందన్నారు. జియోగ్రఫీ ఇండికేటర్ జోన్ లో మాత్రమే ఈ చేనేత వస్త్రాలను తయారు చేయాలని... ఇక్కడ కాకుండా మరెక్కడా అయిన డూప్లికేట్ వస్త్రాలను తయారు చేస్తే... కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద నడిచే డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ అఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ అనే కేంద్ర ప్రభుత్వ విభాగానికి కంప్లైంట్ చేయాలన్నారు. సాంప్రదాయ వస్త్రాలతో పాటు మారుతున్న అభిరుచులకు తగ్గట్టుగా డిజైన్ లు ఉండాలని అలాగే వాటిని ఎక్కడ మార్కెటింగ్ చేస్తే ఎక్కువ డిమాండు వస్తుందో అక్కడ చేనేత వస్త్రాల అమ్మకాలు జరగాలన్నారు. ఈ రోజుల్లో చాలా మంది అమెజాన్, ఇన్స్టాగ్రామ్ లాంటి ఏపిపి ల ద్వారా ఆన్ లైన్ లోనే షాపింగ్ చేస్తున్నారని కార్మికులు కూడా అలాంటి వాటిల్లో చేనేత వస్త్రాలను మార్కెటింగ్ చేయాలన్నారు మహిళా శక్తి పథకం ద్వారా చేనేత మహిళా కార్మికులు లబ్ది పొందాలని కలెక్టర్ సూచించారు. జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు చేనేత ప్రాధాన్యత పైన జరిగిన వ్యాస రచన , వకృత్వ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది.అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సిపల్ చైర్ పర్సన్ జమున, 12 వార్డు కౌన్సిలర్ భూలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి, హ్యాండ్లూమ్, రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖలకు చెందిన జిల్లా అధికారులు, చేనేత సంఘాలకు చెందిన అధ్యక్షులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీలు ఏర్పాటు





జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు): జిల్లా బి.ఆర్.యస్. పార్టీ కార్యాలయంలో జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధ్యక్షతన జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్, సారంగాపూర్, రాయికల్ మండలాలకు సంబంధించిన సమన్వయ కమిటీలను ఆయా మండలాలకు సంబందించిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. జగిత్యాల నియోజకవర్గం కు సంబంధించి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ పార్టీ ని బలోపేతం చేద్దామని, బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారాని బి ఆర్ యస్ పార్టీ కి కార్యకర్తలు పట్టుగోమ్మలు అని "సమన్వయ కమిటీలు "పార్టీ ని పటిష్టం చేయాలనీ విద్యాసాగర్ రావు తెలిపారు...

**ఎమ్మెల్సీ యల్ రమణ మాట్లాడుతూ....**

జగిత్యాల నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని ప్రస్తుత ప్రభుత్వం రుణమాఫీ విషయం లో రుణమాఫీ కానీ వారికి మన పార్టీ కేటాయించిన నంబరుకు వాట్సాప్ ద్వారా వారి వివరాలు అందించడంలో కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలనీ పేర్కొన్నారు.

దావ వసంత సురేష్ మాట్లాడుతూ... అందరితో సమన్వయ%శీ% చేసుకుంటూ పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పేర్కొన్నారు.

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ..**

జగిత్యాల నియోజకవర్గ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామని, ప్రస్తుత బడ్జెట్ చూస్తూ రుణమాఫీ విషయంలో బడ్జెట్ కేటాయింపులు సరిగా లేవని , మహాలక్ష్మి ద్వారా పెన్షన్ గురుంచి,బడ్జెట్ లో లేదని, మళ్ళీ వచ్చేసారి బి ఆర్ యస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ....**

భారసా నాయకులు, కార్యకర్తలు మనోదైర్యం కోల్పోవద్దని కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, రైతు భరోసా, రైతు రుణమాఫీ విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ యల్ రమణ,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల,మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, మాజీఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మరియు జగిత్యాల నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ముఖ్యమంత్రికి వివరిస్తా

# న్యాయం జరిగే వరకూ కృషి చేస్తా

## కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్



జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణంలో ఇళ్ల స్థలాల సాధన కోసం నిరవధిక నిరసన కార్యక్రమం జగిత్యాల ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా ఏర్పాటుచేసిన దీక్ష శిబిరం ఐదు రోజులుగా కొనసాగుతుంది జర్నలిస్టులు చేస్తున్న నిరవధిక దీక్షకు మద్దతుగా కోరుట్ల శాసనసభ సభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు చేస్తున్న నిరసన కార్యక్రమం మాకు చాలా బాధనిపించింది వారికి రావలసిన ఇళ్ల స్థలాలు న్యాయ పరమైన హక్కులే కోరుతున్నారన్నారు. వారు చేస్తున్న పోరాటం న్యాయ బద్ధమైనదన్నారు వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా అన్నారు జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ నా సహకారం ఉంటుందని అన్నారు.

**పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి: ఎమ్మెల్సీ, ఎల్ రమణ**

జగిత్యాల పాత్రికేయులకు అన్యాయం జరిగింది అనే మాట వాస్తవమే అన్నారు. గడచిన కాలంలో ఎమ్మెల్యేగా పని చేశాను తాను ప్రతిపక్షంలో ఉండడం బాధాకరమైన విషయం ఇళ్ల స్థలాల కోసం కృషి చేశాను కొన్ని కారణాల ఆగిపోయింది అన్నారు .ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాలు ఇప్పించేంతవరకు కృషి చేస్తానని అన్నారు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు జగిత్యాల జిల్లాలో మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు చేయలేకపోయారన్నారు ఇప్పటికైనా పాత్రికేయులను గుర్తించి వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించడం ప్రభుత్వం బాధ్యత అని అన్నారు ఇప్పుడైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి కుని జర్నలిస్టులు చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం వెంటనే న్యాయం జరిగేలా చూడాలని కోరారు ఈ దీక్ష శిబిరానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతమ్ రెడ్డి సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రావు అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ యాకూబ్ పట్టణ ప్రముఖులు ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల చారి, గుడాల రాజేష్ గౌడ్, చేరుకుని సంఘీభావం తెలిపారు దీక్షలో పాల్గొన్న బి అంజయ్య వేణుగోపాల్ జహీరుద్దీన్ హరికృష్ణ, చింత లక్ష్మణ్, చింత నరేష్, సాదుల రవి, లింగమూర్తి, రఘు, రాజిరెడ్డి, శనిగరపు శ్రీనివాస్ కత్రోజు వినయ్, మండరోజు ప్రసాద్ లకు జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగ భూషణం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జె జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఏ ప్రదీప్ కుమార్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగుల గోపాల చారి లతోపాటు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.




# సమాజంలో లింగ సమానత్వాన్ని సాధించడం కోసం ప్రతి ఒక్కరి కృషి చేయాలి : జనరల్ స్పెషలిస్ట్ స్వప్న

గొల్లపల్లి ఆగస్ట్ 07 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఫర్ హబ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనరల్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ ప్రస్తుత నేటి ప్రపంచంలో బాలురులతో పాటు బాలికలు కూడా అన్ని రంగాలలో ముందు ఉంచడానికి, లింగ సమానత్వాన్ని సాధించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన, భేటీ బచావో బేటి పడావో లాంటి పథకాలను తీసుకురావడమే కాకుండా బాలికలపై లేదా మహిళలపై ఎవరైనా వేధింపులకు గురిచేసిన లేదా వారి యొక్క హక్కులను భంగం చేసిన ధైర్యంతో ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 100కు గాని 1098 గాని ఫోన్ చేస్తే వారిపై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాల్యవివాహాలు నిర్మూలించడం వలన లింగ సమానత్వం సాధించుటకు దోహదం చేస్తుందని అన్నారు.



# చేనేత కార్మికుడు కడవేరు మార్కండేయకు కిడ్నీలు పెయిల్ : ఆదుకోవాలని వినతి

జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు): జనగామ జిల్లాలోని వివర్స్ కాలనీ లో ఓ చేనేత కార్మికుని దీనస్థితి రెండు కిడ్నీలు ఫెయిల్ అయి అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నాడు. చేనేత కార్మికుడు కడవేరు మార్కండేయ చేనేతను నమ్ముకుని జీవిస్తున్న కుటుంబం. అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన మార్కండేయకు చేనేత దినోత్సవ సందర్భంగా యెనగందుల కృష్ణ నేత2వేల రూపాయలు అర్దిక సహాయం అందజేశారు. మార్కండేయ కుటుంబానికి తోచిన విధంగా కడవేర్గు మార్కండేయ 9885498391 పోన్ పే/గూగుల్ పే గాని చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.



# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు

గొల్లపల్లి ఆగస్ట్ 07 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలంలోని చిలువ్వకోడూరు తిరుమలపూర్ వెంగలాపూర్ అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమంలో ఏడు నుండి తొమ్మిది నెలల గర్భవతి తీసుకొనవలసిన జాగ్రత్తలు ఆహారము ఆరోగ్యము బరువు హిమోగ్లోబిన్ పుట్టిన వెంటనే గంటలోపు మురుపాల ప్రాముఖ్యత రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు గింజ ధాన్యాలు పప్పు దినుసులు అంగన్వాడీ కేంద్రంలో ఒకరోజు సంపూర్ణ భోజనము తినవలెనని పుట్టినరోజు ముర్రుపాలు పట్టించవలెనని మురుపాలలో విటమిన్ 'ఎ' అధికంగా ఉంటుందని వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని అమ్మపాలు అమృతంతో సమానమని గర్భవతులకు వివరించనైనది ఆరు నెలల లోపు బాలింత తీసుకొనవలసిన ఆహారపు అలవాట్లు పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధి నిరోధక టీకాలు కేవలం 6 నెలల వరకు తల్లిపాలు పట్టించవలెనని తల్లిపాలలో ఎక్కువ విటమిన్స్ ఉంటాయని తల్లులు కూడా సరియైన టైంకు సరియైన ఆహారం తీసుకొనవలెనని రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పప్పు దినుసులు తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలు జబ్బుల నుండి కాపాడవచ్చునని ఎక్కువగా డయేరియా నిమోనియా వ్యాధులనుండి పిల్లలను సంరక్షించవచ్చునని అవగాహన కలిగించనైనది ఆరు నెలలు దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించి దాని యొక్క ప్రాముఖ్యతను రోజు పిల్లలకు ఏ పరిమాణంలో మనము తినే ఆహారము పిల్లలకు మెత్తగా గుజ్జులాగా చేసి పెట్టవలెనని దానితోపాటు సీజనల్గా దొరికే పండ్లను కూడా పిల్లలకు అందించవలెనని అవగాహన తల్లులకు కలిగించనైనవి 7 నెలల నుండి రెండు సంవత్స రాల పిల్లల ఇండ్లను సందర్శించి వాళ్ళ వయసుకు తగిన బరువు ఎత్తు వారు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు వారి యొక్క కుటుంబాల సభ్యులకు గృహ సందర్శనల ద్వారా వివరించడం సీజనల్ వ్యాధుల మీద దోమల నివారణ పరిసరాల పరిశుభ్రత కిషోర్ బాలికలకు హైజిన్ రక్తహీనత మహిళ సాధికారిక జెండర్ స్పెషల్ గౌతమి భేటీ బచావో బేటి పడావో పథకం గురించి ఫోను వాడకము వల్ల కలిగే నష్టాలు గూర్చి ఆడపిల్లలకు చదువు యొక్క ప్రాముఖ్యత ఫైనాన్షియల్ లిటరసీ హేమశ్రీ కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవనజ్యోతి బీమా యోజన పైన తల్లులకు అవగాహన కలిగించనైనదిఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమాలు నిర్వహించడం ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, జ్యోతి, కార్యదర్శి విక్రమ్, హెచ్ఎం లక్ష్మిబాయి హెల్త్ సూపర్వైజర్ శారద, ఏఎన్ఎం విమల, సుమలత, అంగన్వాడీ టీచర్స్ విజయ గంగాభవాని అంగన్వాడీ టీచర్స్ లాల్ బి లలిత హరిత దమ్మన్నపేట అంగన్వాడి టీచర్ రజిత, వెంగలాపూర్ అంగన్వాడి టీచర్ సరోజన, గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.